విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా పీఈటి పోస్టులను భర్తీ చేయాలి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా ఉపాధ్యాయ, పిఈటి పోస్టులు భర్తీ చేయాలని ఏఐవైఎఫ్ నాయకులు సోమవారం స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్ కూర్మానాథ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా మాట్లాడుతూ గత 4 సంవత్సరాల నుండి డీఎస్సీ నోటిఫికేషన్ ప్రభుత్వం విడుదల చేయలేదన్నారు. దాంతో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది బిఈడి, టిటిసి చదివిన నిరుద్యోగ యువకులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాలయినా ఒక్క డీఎస్సీ ప్రకటన రాకపోవడంతో నిరుద్యోగులకు వయోపరిమితి పెరిగి, ఉద్యోగాలు పొందేందుకు అనర్హులుగా మిగిలిపోతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పీఈటి ఉద్యోగాలు భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాడు నేడు పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్న నేపథ్యంలో మెరుగైన విద్యను అందించాలంటే ఉపాధ్యాయ పిఈటి పోస్టులు భర్తీ చేయడం ద్వారానే సాధ్యమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 50వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్న భర్తీ చేయడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. ప్రభుత్వం అనుకున్న 100 శాతం అక్షరాస్యత నెరవేరాలంటే, ఖాళీగా ఉన్నటువంటి ఉపాధ్యాయ పిఈటి పోస్టులు భర్తీ చేయడమే ఏకైక మార్గమనీ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏఐవైఎఫ్ నాయకులు బాదుల్లా, సర్దార్, సుల్తాన్, కరీముల్లా, గౌస్ బాషా పాల్గొన్నారు.

గోనెసంచులిచ్చి కొనుగోలు మరిచారు

-కలెక్టర్ కు అఖిలపక్ష రైతు సంఘం వినతి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: జిల్లాలోని పలు గ్రామాలలో రైతులకు అధికారులు, గోనె సంచులు(గోతాలు) ఇచ్చి ధాన్యం కొనుగోలను మరిచా రని, జాయింట్ కలెక్టర్ కూర్మానాద్ కు అఖిలపక్ష రైతు సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. స్థానిక కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో సోమవారం ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష రైతు సంఘం జిల్లా కన్వీనర్ గంగపట్నం రమణయ్య, ఏపీ రైతు సంఘం కన్వీనర్ ఎస్ కే.శాన్ వాజ్ లు మాట్లాడారు. నెల్లూరు వగారి వరిరకం పంట జిల్లాలో 20 శాతం విస్తీర్ణంలో రైతులు పండించారని తెలిపారు. సుమారు రెండు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. సుమారు 50 శాతం పంట నూర్పుడి దశలో ఉందని తెలిపారు. జిల్లాలోని జలదంకి, బోగోలు, ఎస్ పేట, సంఘం, ఆత్మకూరు తదితర మండలాలలో వరి కోతలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర కంటే మిల్లర్లు రూ. 3000 తగ్గించి కొంటున్నారని ఆరోపించారు. ప్రస్తుతం వాతావరణం ఇప్పుడు ఎలా ఉంటుందో చెప్పలేని స్థితిలో ఉందన్నారు. ఇప్పటికే రైతులు తీవ్ర నష్టాన్ని చవి చూశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నెల్లూరు మసూరి ధాన్యాన్ని మద్దతు ధరకే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పలువురు రైతు సంఘం నాయకులు, రైతులు వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

వక్ఫ్ ఆస్తులను తిరిగి అప్పగించండి

విశాలాంధ్ర - కావలి : టిడిపి నాయకులు ఆక్రమించిన వక్ఫ్ ఆస్తులను తిరిగి అప్పగించి వారి చిత్తశుద్ధి ని నిరూపించు కోవాలని ముస్లిం నేతలు డిమాండ్ చేశారు. సోమవా రం ఈ సందర్భంగా వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ 2013 నుండి 2018 మధ్య కాలంలో టిడిపి లోని నాయకులు వక్ఫ్ ఆస్తులను ఆక్రమించు కున్నారని, వాటికి సంబంధించి తగిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయన్నారు. ఎలాం టి ఆస్తులు ఆక్రమించుకోలేదని చెప్పే తెలుగుదేశం నాయకులు, ఆ వక్ఫ్ ఆస్తులు తమకు ఎలా వచ్చాయో ఆధారాలను బయట పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ జిల్లా మెంబర్ షేక్ షఫీ ఉల్లా, మెంబర్ దస్తగిరి భాషా, జామియా మసీద్ ప్రెసిడెంట్ ఎస్ డి అబ్దుల్ రషీద్, అహలేసున్నతుల్ ఉత్తరం పేట మసీద్ ప్రెసిడెంట్ షేక్ అన్సర్, ముస్లిం వెల్ఫేర్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ షేక్ నజీర్ భాష, షేక్ దస్తగిరి భాషా (బాబు బాయ్,) మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఆహారం పంపిణీ

విశాలాంధ్ర - కావలి : పట్టణానికి చెందిన తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, జోన్ - 3 ఆర్ టిఎస్ కోఆర్డినేటర్ గుంటుపల్లి శ్రీదేవి చౌదరి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరి గాయి. ఈ సందర్భంగా ఆమె అభిమానులు కావలి రూరల్ మండలం తాళ్లపాలెం ఆదరణ కేంద్రంలో, బోగోలు మండలం మంగమూరులోని భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ లోని అనా థలకు 100 మంది కి పైగా బిర్యానీ ప్యాకెట్లు, పండ్లు, పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీలో ఉన్నత పదవులు పొంది, ఇంకా ఉన్నత శిఖరాలు అందుకోవాలని వారు ఆకాంక్షించారు.

41 డివిజన్ లో గ్రీవెన్స్ డే కి శ్రీకారం

వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కార్పొరేటర్ విజయలక్ష్మి

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేష న్: నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 41వ డివిజన్లో కార్పొరేటర్ కువ్వా కొల్లు విజయలక్ష్మి వినూత్న కార్యక్ర మా నికి శ్రీకారం చుట్టారు. సోమవారం 41 వ డివిజన్ సచివాలయంలో ప్రజా విజ్ఞప్తుల దినం నిర్వహించారు. సాధా రణంగా నగరపాలక సంస్థ కార్యాలయంలో స్థానిక సమస్యలపై ప్రతి సోమవారం నిర్వహిస్తుంటారు. అయితే డివిజన్ స్థాయిలోనే సమస్యలు తెలుసుకొని సచివాలయ స్థాయిలోనే పరిష్కరించేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని విజయలక్ష్మి తెలిపారు. సచివాలయ అడ్మిన్లు, వాలంటీర్లు సమక్షంలోనే ప్రజల నుంచి ఆమె వినతి పత్రాలు స్వీకరించి అక్కడికక్కడే కొన్ని సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపీ , రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచనల మేరకు డివిజన్ స్థాయిలో ప్రజా విజ్ఞప్తుల దినం నిర్వహించామని తెలిపారు. సచివాలయ స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి, కార్పొరేషన్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వారి సహకారంతో పరిష్కరిస్తామని తెలిపారు. ఈనెల 7 నుంచి 14వ తేదీ వరకు నిర్వహించే జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి సంబంధించి గృహసారథులు, సచివాలయం కన్వీనర్లు, వాలంటీర్లకు దిశా నిర్దేశం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచి వాలయ అడ్మిన్లు బాలరాజు, విజయకుమార్, సౌజన్య, 41 వ డివిజన్ సచివాలయం కన్వీనర్లు కువ్వా కొల్లు బాబ్జి, సుతారం సురేష్, వీరాచారి, తంజావూరు వేణు, గోపి, పుష్పాల మధు, మహేశ్వరి పాల్గొన్నారు.

ప్రశాంతంగా పది పరీక్షలు

విశాలాంధ్ర-మనుబోలు: మను బోలు మండలంలో ప్రశాంతంగా పది పరీక్షలు జరిగా యి. మండల కేంద్రమైన మనుబోలు హైస్కూల్లో 150 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా రెగ్యులర్ విద్యార్థులు ముగ్గురు గైర్హాజరు కావడంతో 95 శాతం విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు సోమవారం చీఫ్ సెక్రటరీ విజయలక్ష్మి పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా 10 పరీక్షలు జరిగాయని ఆమె మీడియాకు తెలిపారు. ఇకముందు జరిగే పరీక్షలు కూడా ఇదే విధంగా కొనసాగేందుకు చర్యలు తీసుకుంటా మన్నారు. తెలుగు పరీక్షను విద్యార్థులు బాగా రాసినట్లు ఒకరికొకరు చెప్పుకోవడం కనిపించింది. తాము అనుకున్న ప్రకారమే ప్రశ్నలు పేపర్ వచ్చిందని ఒకరికొకరు చర్చించుకుని సంతోషం వ్యక్తం చేస్తుం డడం కనిపిం చింది. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ను అమలు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద పండగ వాతావరణం నెలకొంది. మండల వ్యాప్తంగా 350 మందికి పైగా విద్యార్థులు 10 పరీక్షలు రాసిన విషయం అందరికీ తెలిసిందే.

ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

విశాలాంధ్ర- కొండాపు రం: మండలంలో పదవ తరగతి పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా జరి గాయని పరీక్షల చీఫ్ అధి కారులు తెలిపారు. మండ లం లోని రెండు పరీక్ష కేంద్రాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 155 మంది విద్యార్థు లకు గాను 153 మంది, ఏపీ మోడల్ పాఠశాలలో 174 మందికి గాను 173 మంది పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. విద్యార్థు లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఒక్కో టేబుల్ కు ఒకరిని మాత్రమే కేటాయించామని అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉందని ఎస్ఐ షైక్ ఖాజావలీ తెలిపారు. రెండు కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

పరీక్ష కేంద్రాలను తనిఖీచేసిన తహాశీల్దారు

విశాలాంధ్ర- కలువాయి :సోమవారం నుండి ప్రారంభమైన పదో తరగతి పరీక్ష కేంద్రాలను కలువాయి తహాశీల్దార్ పసుపులేటి సుబ్రహ్మణ్యం తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలగ కుండా చూడాలని ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాల ముందు ఉన్న దుకాణాలను, జెరాక్స్ షాపులన్నీ మూసి వేయాలని ఆయన తెలిపారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారి జి. సుధీర్ బాబు మాట్లాడుతూ 402 విద్యార్థులకు గాను 399 విద్యార్థులు హాజరైనట్లు ఆయన తెలిపారు.

కలుగోళ శాంభవిని దర్శించుకున్న డిఐజి లక్ష్మి

విశాలాంధ్ర - కావలి : గ్రామదేవత కలుగోళ శాంభవి అమ్మవారిని రాష్ట్ర పోలీస్ కమ్యూనికేషన్ డిఐజి లక్ష్మి సోమవారం దర్శించుకున్నారు. ఆలయం ధర్మకర్త కసవరాజు కృష్ణమోహన్, వెంకారెడ్డి, ఆలయపూజారి శ్రీకాంత్ పూర్ణ కుంభం, మేళ తాళాలతో స్వాగతం పలికి అమ్మవారి సన్నిధి లో ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త ఎం.మాలకొండారెడ్డి , భక్తులు భాస్కర్ రెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, రామచంద్రయ్య, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు రైతు కూలీ సంఘం ఉమ్మడి నెల్లూరు జిల్లా మహాసభ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:రైతు కూలీ సంఘం ఉమ్మడి నెల్లూరు జిల్లా మహాసభ నేడు ఉదయం 11 గంటలకు నెల్లూరు లోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల ఏనుగు సుందరరామిరెడ్డి రోటరీ ఆడిటోరియం లో నిర్వహించనున్నారు. ఈ మహాసభలో రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ ఝాన్సీ ప్రారంభోపన్యాసం చేస్తారు. సభలో ఏఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి జెకిషోర్ బాబు, ఎన్‌వైఎస్ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీరెడ్డి, రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి సునీత, సహాయ కార్యదర్శి రమణయ్య, కోశాధికారి సుబ్బారాయుడు తదితరులు ప్రసంగిస్తారు. రైతాంగం ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలపై దేశ, రాష్ట్ర పాలకుల విధానాలపై విశ్లేషణాత్మక ప్రసంగా లుంటాయి. రైతు కూలీలు, శ్రమ జీవులతో పాటు ప్రజాస్వామిక వాదులంతా పాల్గొని సభను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి సునీత ఒక ప్రకటనలో కోరారు.

దేవస్థానం ఆక్రమణదారుల పై చర్యలు తీసుకోండి

స్పందనలో జిల్లా అగ్నికుల క్షత్రియ సంఘం వినతి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: నవాపేటలోని శ్రీ కృష్ణ ధర్మరాజ స్వామి దేవ స్థానం స్థలాన్ని పలు వురు ఆక్రమిస్తు న్నారని, చర్యలు తీసుకో వా లని జిల్లా అగ్నికుల క్షత్రియ సంఘం కలెక్టరే ట్ స్పందన కార్యక్రమం లో సోమవారం వినతి పత్రం అంద జేశారు. ఈ మేరకు సహాయ కమిషనర్ కు వినతి పత్రా లు అందజే శామ ని తెలిపారు. అయిన ప్పటికీ ఆక్రమణదారుల పై చర్యలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు తక్షణమే స్పందించి ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎబివిపి నూతన కార్యవర్గం నియామకం

విశాలాంధ్ర - కావలి: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి) కావలి పట్టణ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షులుగా సాధనాల దామోదర్ నాయుడు, కార్యదర్శిగా త్రినాథ్, సహాయ కార్యదర్శిగా నవీన్, హరీష్ లను నియమించారు. స్థానిక ఆర్ఎస్ఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పరదేశి గంగాధర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి నూతన కార్యవర్గాన్ని 20 మంది సభ్యులతో నియమించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగాధర్ మాట్లాడుతూ 75 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర ఉన్నటువంటి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఈ దేశంలో అనేక విపత్తుల సమయంలో చేసిన సేవ మరువలేనిది అని అన్నారు. అదేవిధంగా విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం లాఠీలకు, తూటాలకు భయపడకుండా నినదించే ఏకైక విద్యార్థి సంఘం ఏబీవీపీ అని తెలియజేశారు. పూర్వ కార్యకర్తలు చేసిన పనిని స్ఫూర్తిగా తీసుకొని ఇంకా రెట్టింపు ఉత్సాహంతో ఈ నూతన కార్యవర్గం విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ,దేశం కోసం విద్యార్థి పరిషత్ సిద్ధాంతంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నెల్లూరు జిల్లా కన్వీనర్ మల్లవరపు అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ అవినీతి బయటపడుతుందని ఉద్యోగులను రెచ్చగొడుతున్న పాలకులు

మాజీ మంత్రి సోమిరెడ్డి ఆరోపణ

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: వైసీపీ నేతల అక్రమాలు బయటపడతాయనే ఉద్యోగులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని, అక్రమ లేఅవుట్లలో కొందరు అధికారుల పాత్రపై సాక్షిలో వచ్చిన కథనాలపై గోవర్ధన్ రెడ్డి ఏం చెబుతారు? మా పోరాటం ప్రభుత్వ ఉద్యోగులందరిపై కాదు.. అవినీతి, అక్రమాల్లో వైసీపీ నేతలతో చేతులు కలిపిన కొందరిపైనే.. అని నెల్లూరులో సోమవారం మీడియాతో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో లేవుట్లు, ఇరిగేషన్ పనులు, సిలికా మైనింగ్‌లో జరుగుతున్న దోపిడీపై పోరాటం చేస్తామనగానే మంత్రి కాకాణి ఉలికొలికి పడుతున్నాడు. నుడా, ఇరిగేషన్, మైనింగ్ ఇరిగేషన్ శాఖల్లోని కొందరు అధికారుల సహకారంతో వైసీపీ నేతలు అక్రమాలకు పాల్పడటం ముమ్మాటికీ నిజంలే అవుట్ల ఏర్పాటులో భారీ అక్రమాలు జరుగుతున్నాయని అనుమతులు జాన్తానైలి శీర్షికతో సాక్షి వార్త రాసిందని, పెన్నా పరివాహక ప్రాంతంలోని భూములు ఆక్రమణకు గురవుతున్నా ఉన్నతాధి కారులు కానుకలు తీసుకుని మౌనం దాల్చారని వార్త రాశారు. గతంలో ధాన్యం కొనుగోళ్లలో కుంభకోణం పైనా గింజగింజకూ దోపిడీ పేరుతో సాక్షిలో వార్తలు వచ్చాయన్నారు. నూకేశారు అని నేను వాడినపదం బూతు అంటూ కాకాణి తెగ గుంజు కుంటున్నాడని, ఆయన మాదిరిగా తల్లిదండ్రులను కుటుంబ సభ్యులను ఉద్దేశించి మాట్లాడలేదని బాధపడిపోతున్నట్టున్నాడు. అక్రమాల్లో కొందరు అధికారుల పాత్రపై సాక్షిలో వచ్చిన వార్తలకు ఆయన ఏం సమాధానం చెబుతాడు. ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులంటే తమకెంతో గౌరవం ఉంది..కేవలం కొందరు అధికారుల తీరునే ప్రశ్నిస్తున్నా మన్నారు. ఉద్యోగులు వివిధ అంశాలపై పోరాటాలు చేసిన సందర్భంలో వారి శిబిరాలకు వెళ్లి మద్దతు పలికామని, పలుకుతూనే ఉంటా మని, సిలికా మైనింగ్ లో వేల కోట్ల దోపిడీ నిజం ఇరిగేషన్ పనుల్లో వందల కోట్ల అక్రమాలు వాస్తవం జిల్లాలో అక్రమ లేఅవుట్లు 210 ఉందనేది బహిరంగ రహస్యం అన్నారు. ఒక్క కనుపూరు కాలువ పనుల్లో రూ.30 కోట్ల అవినీతి జరిగిందని మేం పాదయాత్ర చేస్తే నాలుగు రోజుల తర్వాత రూ.30 కోట్లు కాదు..రూ.40 కోట్ల పనులని సాక్షిలో వార్త చూసి మేమే ఆశ్చర్య పోయామని, సర్వేపల్లి రిజర్వాయర్ లో జరిగిన గ్రావెల్ దందాలో వైసీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డిపై కేసులు పెట్టి చేతులు దులుపుకున్నారన్నారు. ఆయనకు కోపం రావడంతో చివరకు చేతులెత్తేశారు. ప్రతి అంశంలో అవినీతి, అక్రమాలకు తెరలేపిన కాకాణి గోవర్ధన్ రెడ్డి రోజూ అక్రమ సొత్తు లెక్కపెట్టనిదే నిద్రపట్టని స్థితికి చేరుకున్నాడన్నారు. జిల్లాలో ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ లేవని, వైసీపీ నేతలు అవినీతి, అక్రమా లతో సింహపురి ప్రతిష్టను పెన్నానదిలో కలిపేశారు.. మేము నల్లపరెడ్డి, నేదురుమల్లి, ఆనం కుటుంబాలు రాజకీయాలు దశాబ్దాలు గా చేస్తున్నామని కానీ ఎప్పుడూ ఇలా దిగజార లేదన్నారు. ఈ నెల 7న చంద్రబాబు నాయుడు నెల్లూరు పర్యటన ముగిసిన తెల్లారి నుంచే పోరాటం చేపడతామని, సిలికామైనింగ్ ఇరిగేషన్, నుడాలో జరుగుతున్న అవినీతి, అక్రమాల బండారం బయట పెట్టబోతున్నామన్నామని చంద్రమోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ముగిసిన పౌష్టికపక్షోత్సవాలు

విశాలాంధ్ర-ఉదయగిరి: స్థానిక స్త్రీ శక్తి భవనంలో సిడిపిఓ ప్రాజెక్టు అధికారిని ఆధ్వర్యంలో పౌష్టిక వక్షోత్సవాల ముగింపు నిర్వహిం చారు. ఈ సందర్భంగా సిడిపిఓ ప్రాజెక్ట్ అధికారి పచ్చ లావణ్య మాట్లాడుతూ పిల్లల పెరుగుదలకు పౌష్టి కాహారం ఎంతో అవసరమని అన్నారు. గతంలో పెద్దలు జొన్న రాగులు సొద్దలు అధికంగా వాడి పుష్టిగా ఆరోగ్యంగా జీవించే వారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. చిరుధాన్యాలు వాడితే ఆరోగ్యంగా బలిష్టంగా తయారవుతారన్నారు. ఇదే కార్యక్రమంలో డాక్టర్ కల్పన మాట్లాడుతూ గర్భిణీలు ప్రతినెల పరిశీలి ంచుకోవాలన్నారు మంచి పౌష్టిక ఆహారం వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పావులూరి సామ్రాజ్యం బిట్ టు ఎంపీటీసీ షేక్ పెద్ద మస్తానీ అంగన్వాడి సూపర్వైజర్లు శారద తేజస్విని అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ సోషల్ మీడియా కార్యకర్తల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-కందుకూరు: కందుకూరు నియోజకవర్గం లోని సోషల్ మీడియా మరింత యాక్టివ్ గా పని చేయాలని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్ చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు. టిడిపి కార్యాలయంలో టిడిపి సోషల్ మీడియా సమావేశం జరిగింది. టిడిపి కార్యక్రమాల సమాచారాన్ని వాట్సాప్, ఫేస్ బుక్, ట్విట్టర్, ఇన్ స్టాగ్రామ్ ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలన్నారు. చంద్రబాబు నాయు డు ప్రభుత్వ హయాంలో వివిధ వర్గాల కోసం అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను లెక్కలు, ఆధారాలతో సహా అందరికీ తెలియజేయాలని వెల్లడించారు. అలాగే గత ఎన్నికలప్పుడు జగన్మోహన్ రెడ్డి అనేక అబద్ధపు హామీలతో ప్రజల్ని నమ్మించారని, ఏ హామీలు అమలు చేయలేకపోయారో, వాటి గురించి కూడా వాస్తవాలు ప్రజలకు తెలిసేలా పనిచేయాలన్నారు. టిడిపి పైనా, నాయకుల పైనా వైసిపి సోషల్ మీడియాలో కుట్రపూరితంగా చేసే దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సూచిం చారు. అన్ని గ్రామాల్లో సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే కార్యకర్త లను ప్రోత్సహించాలని, వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అందరికీ తెలిసేలా పోస్టులు పెట్టాలన్నారు. పార్లమెంట్ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ రసూల్ బాషా మాట్లాడుతూ మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో యువత మొత్తం తెలుగుదేశం వైపే నిలబడ్డారని, రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయాన్ని ఎవరూ ఆపలేరని అన్నారు. పార్టీకి సంబంధించిన ఐ టి డి పి, సోషల్ మీడియా కార్యకర్తలు ఉత్సాహంతో పని చేస్తున్నారని అభినందించారు. ఎన్నికలు సమీపించే కొద్దీ వైసీపీ ఆధ్వర్యంలో సరికొత్త కుట్రలు మొదలవుతాయని, మన పార్టీపై ఫేక్ ఎకౌంట్లతో దారుణమైన ప్రచారాలు చేస్తారని అన్నారు. పార్టీ కార్యకర్తలు అలర్ట్ గా ఉంటూ, వాస్తవాలను ప్రజలకు తెలియ చెప్పాల్సిన బాధ్యత తీసుకోవా లన్నారు. పార్టీని సమర్థవంతంగా ముందుకు నడిపించడంలోనూ, కార్యకర్త లకు అండగా ఉండడం లోనూ ఇంటూరి నాగేశ్వరరావు ముందంజలో ఉంటున్నారని, కందుకూరు నుంచి ఆయన ఎమ్మెల్యేగా గెలవడం తథ్యమని అన్నారు. నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా మాట్లాడుతూ కందుకూరు నుంచి ఇంటూరి నాగేశ్వరరావు ఎమ్మెల్యేగా, అక్కడ చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రి గా చేసే వరకు నియోజకవర్గ ఐ టిడిపి, సోషల్ మీడియా కార్యకర్తలందరం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు. నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పొడపాటి మహేష్ మాట్లాడుతూ ఇకనుంచి తెలుగు యువత ఆధ్వర్యంలో ప్రతి గ్రామానికి వెళ్లి ప్రభుత్వ దుర్మార్గాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తామని, టిడిపి గెలుపు లక్ష్యంగా కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడిపోయిన వెంకటకృష్ణ, మండల తెలుగు యువత అధ్యక్షుడు రావుల రవి, సాకినేని మనోజ్ పాల్గొన్నారు.

కోనలో వసంతోత్సవాల సందర్భంగా ఆర్జిత సేవలు రద్దు: ఏసి

విశాలాంధ్ర-రాపూరు: రాపూ రు మండలం లోని పెంచల కోన క్షే త్రం పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం లో ఈనెల 4 వ తేది మంగళవారం నుండి 6వ తేది గురువారం వరకు శ్రీరామనవమి వసం తోత్సవం సందర్భంగా ఆర్జిత సేవలు రద్దు చేశామని శుక్రవారం నుండి యదావిధిగా ఆర్జి త సేవలు జరుగుతాయని పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అసిస్టెంట్ కమీషనర్, కార్యనిర్వహణ అధి కారి జనార్ధన్ రెడ్డి తెలిపారు.

అధికారం లేక సోమిరెడ్డి పిచ్చి ప్రేలాపనలు: మంత్రి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రజలు ప్రతి ఎన్నికలో ఓడించడంతో అధికారం లేక సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పిచ్చి ప్రేలాపనాలు పేలు తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. 'భాష..భాష' అంటూ మాట్లాడిన సోమిరెడ్డి ఏ భాష మాట్లాడు తున్నారో ప్రజలందరూ చూస్తున్నారని విమర్శించారు. సర్వేపల్లి నియోజక వర్గం వెంకటా చలం మండలం నిడిగుంటపాళెం సచివాలయ పరిధిలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా 2వ రోజు పుంజులూరుపాడు గ్రామంలో పర్యటించిన వ్యవసాయ సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి 1కోటి 30 లక్షల రూపాయలతో నిర్మించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి గడపకు వెళ్లడం, ప్రతి కుటుంబాన్ని పలకరించి, జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో వారికి అందిన సంక్షేమ పథకాలను వివరిస్తున్నామన్నారు. గ్రామాల్లోని ప్రజలకు సంపూర్ణంగా సంక్షేమ పథకాలు అందించడంతో పాటు గ్రామా లను సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా వైసీపీ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలన పట్ల ప్రజలు నూటికి నూరు శాతం సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారన్నారు. గ్రామాల్లో సుదీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న అనేక సమస్యలకు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత పరిష్కారం చూపామన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో గ్రామా ల్లో మౌలిక సదుపాయాల కోసం కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించి, పనులు పూర్తి చేసి ప్రారంభిస్తున్నామన్నారు. ప్రభుత్వంపై విమర్శలు చేయాలన్న ఉద్దేశం

తో టిడిపి నాయకులు లేనిపోని విమర్శలుచేస్తు న్నా రని, ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు సంపూ ర్ణం గా అంద దంతో టిడిపి నాయ కులు ఫ్రస్టేషన్‌తో మాట్లాడుతున్నార న్నా రు. నిన్నటి వరకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై, వైసీపీపై, తమపై విమర్శలు చేసిన టిడిపి నాయకులు చివరకు అధికారులపై కూడా విమర్శలు సంధిస్తు న్నారన్నారు. 'భాష.. భాష' అంటూ మాట్లాడిన సోమిరెడ్డి ఏ భాష మాట్లాడుతున్నాడు? అని ప్రశ్నించారు. సోమిరెడ్డి మాట్లాడే భాష అతనికే మంచిగా ఉందేమో.. ప్రజలు గమనిస్తున్నారన్నారు. సోమిరెడ్డి లాంటి పిరికిపంద బెదిరింపులకు భయపడేవారు ఎవరూ లేరన్నారు. సోమిరెడ్డి నాపై ఓడిపోయి, మంత్రిగా వెలగబెట్టి నప్పుడు గ్రామాల్లో తిరగగలి గాడా? అని ప్రశ్నించారు. గ్రామాల్లో సమస్యలపై దృష్టి పెట్టాడా? వాటిని పరిష్కరిం చగలిగారా?'అని నిలదీశారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో అనేక సమస్యలను పరిష్కరించామని, అనేక అభివృద్ధి కార్యక్ర మాలను చేపట్టా మన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ మంత్రి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.

6న జల దీక్షకు శ్రీకారం చుట్టిన కోటంరెడ్డి

సమయం ఇచ్చినా స్పందించని వైసీపీ సర్కార్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తొలి నుంచి పోరాటాల్లో కీలకంగా ఉంటారు. అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాన్ని నమ్ముకున్న నాయకుడు శ్రీధర్ రెడ్డి. విద్యార్థి దశ నుంచి సమస్యల పరిష్కారం కోసం అనేకసార్లు అధికారులతో, నేతలతో బహిరంగంగానే పోరాటాలు చేసి విజయాన్ని సాధించిన శ్రీధర్ రెడ్డి తాజాగా తన నియోజకవర్గంలో సమస్యల పరిష్కారం కోసం పోరాటా న్నే అజెండాగా మార్చుకున్నారు. అందులో భాగంగానే ఇటీవల వరుసగా రెండుసార్లు తన కార్యాలయంలో నిరసన దీక్షలు చేపట్టిన ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఈసారి పొట్టే పాలెం కలుజు కోసం బృహత్తర కార్యానికి శ్రీకారం చుట్టారు. అనేక మార్గాలకి ప్రధాన రహదారి నెల్లూరు రూరల్ నియోజక వర్గం మీదుగా కోవూరు, ఆత్మకూరు, ఉదయగిరి నియోజక వర్గాలతో పాటు కడప జిల్లాకి, ఇటుసర్వేపల్లి నియోజక వర్గం లోని పొదలకూరు, వెంకటగిరి నియోజక వర్గంలోని రాపూరు మార్గాలకు వెళ్లే ప్రధాన రహదారి పొట్టే పాలెం. ఈ ప్రాంతంలోని కలుజు ప్రమాదకరంగా మారింది. చెరువులో నుంచి వచ్చే నీరంతా రోడ్డుపైన ప్రవాహంలా ప్రవహిస్తుంది. దీంతో వాహన దారులు తీవ్రమైన ఇక్కట్లు పడుతున్నారు. ఈ విషయాన్ని గతంలో వరదలు వచ్చిన సమయంలో నెల్లూరుకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రత్యక్షంగా చూపించారు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. కలుజుతో పాటు ముక్కుమూడి కందమూరు రోడ్డు కోసం 28 కోట్ల రూపాయలను విడుదల చేస్తూ నిర్ణయం తీసుకుంటా మని హామీ ఇచ్చారు ముఖ్యమంత్రి. అయినా అధికారులు ఈ ఫైల్ ని ఒక్క అడుగు కూడా ముందుకు కదపలేదు. దీంతో అనేకమార్లు ఎమ్మెల్యే అధికారుల చుట్టూ తిరిగారు. అయినా ఎవరూ స్పందించలేదు. ప్రత్యామ్నాయంగా స్థానిక కాంట్రా క్టర్ తో మాట్లాడి కలుజుకు సమీపంలో రోడ్డు నిర్మాణం చేపట్టినా తాత్కాలికంగా మాత్రమే ద్విచక్ర వాహనాలు తిరుగు తున్నాయి. అయితే ఇక్కడ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని పదేపదే వినతి పత్రాలను అధికారులకు అందించారు. ఇంతలో తన ఫోన్ టాపింగ్ వ్యవహారంతో వైసిపి కి దూరంగా జరిగిన ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి తనపై కోపంతో కాకుండా ప్రజా సమస్యలను పరిష్కరించాలని వైసీపీ ప్రభుత్వాన్ని కోరారు. అందులో ప్రధానమైంది పొట్టేపాలెం కలుజు నిర్మాణం కావడంతో దీనిపై దృష్టి పెట్టాలని కూడా కోరారు. ఇప్పటికే

రెండుసార్లు తన కార్యాలయంలో ప్రజా సమస్యల గురించి నిరసన దీక్షలు చేసిన శ్రీధర్ రెడ్డి కలుజు వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని, లేకుంటే ఈ నెల ఆరవ తేదీన జల దీక్ష చేస్తానంటూ హెచ్చరించారు. గత నెల మార్చి 31వ తేదీ లోపు కనీసం టెండర్ అయినా పిలవాలని లేకుంటే దీక్ష చేస్తానని చెప్పినా ప్రభుత్వం స్పందించలేదు. దీంతో ఇక పోరాటమే మార్గంగా ఎంచుకున్నారు. ఏకధాటిగా 10 గంటలు ఈనెల 6వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పొట్టేపాలెం కలుజు వద్ద పారుతున్న నీటిలో శ్రీధర్ రెడ్డి కూర్చోబోతున్నారు. రహదారి లో వాహనదారులకు ఎలాంటిఇబ్బందులు కలగకుండా తాను ఒక్కడే నీటిలో కూర్చొని నిరసన చేపట్టనున్నారు. ఏక ధాటిగా10 గంటల పాటు నీటిలో కూర్చోవడం అంటే చిన్న విషయం కాదని, ఒకసారి ఆలోచించాలని సన్నిహితులు సూచించినా ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదు. ఎట్టి పరిస్థితుల్లో నీటిలో కూర్చొని జల దీక్ష చేసి బ్రిడ్జి నిర్మాణానికి సాధిస్తానని గట్టి పట్టుపట్టారు. దీంతో ఈ నెల 6వ తేదీన జల దీక్షకి పూనుకుంటున్నారుఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి..వైసీపీసర్కార్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.

ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అంగన్‌వాడి సేవలు అందించాలి: ఎంపీడీవో

విశాలాంధ్ర-లింగసముద్రం : మండలి పరిధిలో ఉన్న 45 అంగన్వాడీ సెంటర్లలో పనిచేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు, సూపరు వైజర్లతో సోమవారం ఎంపీడీవో కార్యా లయంలో ఎంపీడీవో శేషు బాబు సమీక్ష సమావేశం సోమవారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారంను నాణ్యత ప్రమాణాలు పాటించాలని పిల్లల హాజరు శాతాన్ని పెంచాలని అంగన్వాడి సెంటర్స్ ను సక్రమంగా నిర్వహించాలని ఎవరైనా అంగన్వాడి సెంటర్ సక్రమంగా నిర్వహించిన వారిపై చర్యలు తప్పని ఆయన తెలిపారు.

ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి బాల్య మిత్రుల సత్కారం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరులోని కృష్ణ చైతన్య కళాశాలలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి బాల్య మిత్రుల ఆధ్వర్యంలో ఆత్మీయ అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా బాల్యమిత్రులు ఎమ్మెల్సీ చంద్రశే ఖర్ రెడ్డిని కలుసుకుని పాఠశాల, కళాశా ల రోజు ల్లో జరిగిన పలు విష యాలను గుర్తుచేసుకొని.. సరదాగా గడిపారు. అనంతరం వారు చంద్రశేఖర్ రెడ్డిని అభినందించి సత్కరించారు. ఎమ్మెల్సీ గా చంద్రశేఖర్ రెడ్డి మరింతపేరు ప్రఖ్యాతలు గడించాలని మిత్రులు ఆకాంక్షించారు.

గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు

విశాలాంధ్ర-లింగసముద్రం : ఈనెల 25 నుండి వచ్చేనెల 24 వరకు మండల పరిధి లోని అన్ని గ్రామాల్లో పశువులకు గాలికుంటుకు వ్యాధి నిరోధక టీకాలు ఇస్తామని చిన్న పావని పశు వైద్యాధికారి సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు నెలల వయసు నుండి గేదె లకు ఆవులకు ఎద్దులకు దూడలకు టీకాలు ఉచితంగా అందిస్తామని ఈ అవకాశాన్ని రైతులంద రూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఆదాని అంటే బిజెపిలా ఉంది: కాంగ్రెస్

విశాలాంధ్ర-ముత్తుకూరు: అదానికి బిజెపి బిజెపి ప్రభుత్వం అండగా ఉందని కాంగ్రెస్ పార్టీ సర్వేపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ పూల చంద్రశేఖర్ తెలిపారు. ఏఐసీసీ మాజీ అధ్యక్షు లు రాహుల్ గాంధీ సభ్యత్వాన్ని తిరిగి పునరుద్ధరిం చా లంటూ ఏఐసిసి ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరసనలలో భాగంగా సోమవారం తాసిల్దార్ కార్యాలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశంలోని 60 వేల కోట్ల మంది ఎల్ఐసి లో దాచుకున్న పేదల డబ్బు అదాని వద్దే ఉందన్నారు. రెండు లక్షల కోట్ల మంది బ్యాంకుల వద్ద దాచుకున్న డబ్బు కూడా ఆధాని వద్దే ఉందన్నారు. అలాగే ఈపీఎఫ్ ఖాతాల్లోని 22 వేల కోట్ల రూపాయలను కూడా అదానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇచ్చిందన్నారు. అదాని, ప్రధాని లకు దగ్గర సంబంధాలు ఉన్నందున ఆయనపై నేటికీ ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం విచారకరమన్నారు. అదానీ దోపిడీపై రాహుల్ గాంధీ సుమారు 45 నిమిషాల పాటు పార్లమెంట్లో చర్చించినందుకు తమ నాయకుడిపై అక్రమంగా కేసులు పెట్టడం, పార్లమెంటు సభ్యత్వం రద్దు చేయడం ఏమిటని ప్రశ్నించారు. తిరిగి తమ నాయకుడిని పార్లమెంట్ సభ్యుడిగా తీసుకునే వరకు పోరాటం ఆపేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దాసరి అంకయ్య, మండల నాయకులు దుంపల నాగరాజు. వీరయ్య, కందుకూరు సిద్దయ్య, వీరయ్య పాల్గొన్నారు.

రాజకీయ నాయకుల అడుగులకు మడుగులొత్తుతున్న ఎంపిడివో సర్పంచ్ ఆగ్రహం

విశాలాంధ్ర - కొండాపురం: మండలంలో రాజకీయ నాయకుల అడుగులకు ఎంపీడీవో బ్రహ్మయ్య మడుగులు వత్తుతున్నారని గానుగపెంట పంచాయతీ సర్పం చ్ మంచాల మల్లికార్జున ఆరోపిం చారు. సోమవారం ఆయన విలేక రుల సమావేశం నిర్వహిం చారు. ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం క్షేత్ర సహా యకుడు మూడు సంవత్సరాల నుంచి విధుల్లో లేదని తద్వారా పేదలకు ఉపాధి హామీ పనులు కల్పనలో ఇబ్బందులు వస్తున్నాయని దాన్ని దృష్టిలో ఉంచుకొని పంచాయతీ తీర్మానించిన వ్యక్తిని నియమిం చాలని ఎంపీడీవో బ్రహ్మయ్యను కోరగా, ఎంపీడీవో సమాధానం చెబుతూఎమ్మెల్యే రాజకీయ నాయకుల ఆధ్వర్యంలో తీర్మానం జరగాలని పంచాయతీ తీర్మానం పనికిరాదని చెప్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీడీవో ,ఏపీవో నిర్లక్ష్య ధోరణికి గ్రామంలోని కూలీలకు సకాలంలో పనులు కల్పించలేకపోతున్నామన్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు చొరవ తీసుకొని మా గ్రామంలో నెలకొన్న ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ను పంచాయతీ తీర్మానం చేసిన వ్యక్తికి ఇవ్వవలసిందిగా గ్రామస్తులు చెబుతున్నారు. ఈ విషయంపై ఎంపీడీవో ను వివరణ కోరగా ఫీల్డ్ అసిస్టెంట్ విషయంపై ఎమ్మెల్యే లెటర్, గ్రామ పంచాయతీ తీర్మానం తీసుకొనివస్తే ఇస్తామని తెలియచేయడం పంచాయతీ తీర్మానం లెటర్ తీసుకొనివస్తే ఫీల్డ్ అసిస్టెంట్ ఇస్తామని ఆయన అన్నారు.

చెరుకుమూడి లో పోషణ పక్వాడపై అవగాహన

విశాలాంధ్ర -మనుబోలు: కిశోరి బాలికలు ఆరోగ్యం పట్ల తీసుకోవ లసిన జాగ్రత్త లు, గురుంచి పోషణ పక్వాడ పై మనుబోలు మండలం చెరుకుముడి అంగన్ వాడి కేంద్రం వద్ద సోమవారం అవగాహన కార్యక్ర మం నిర్వహిం చారు. మడమనూరు సెక్టర్ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆది నారా య ణమ్మ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. శిశు సంక్షేమ శాఖ జిల్లా పిడి దేశాలు మేరకు వెంకటాచలం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ విజయలక్ష్మి సూచనలతో పోషణ పక్వాడ పై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషక విలువలు కలిగిన ఆహారం కిశోర బాలికలు తీసుకొని వారు సూక్ష్మ దాతువు లోపాలు లేకుండా కాపాడు కోవాలన్నారు. ప్రభుత్వం వీరి కోసం అవగాహన కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు సంతోష్ మ్మ , సురేఖ, సీతా రావమ్మ ,మహిళా పోలీసు ప్రశాంతి, కంప్యూటర్ ఆపరేటర్ ప్రియాంక, ఆయాలు, అమరావతి స్థానిక తల్లులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

స్పందన అర్జీలు పునరావృతం కాకూడదు..

అధికారులకు జేసీ హెచ్చరిక

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వివిధ సమస్యలపై ప్రజల నుంచి స్పందన కార్యక్రమానికి అందే అర్జీలు మళ్లీ మళ్లీ పునరావృతం కాకుండా సంతృప్తికర స్థాయిలో నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, అధికారులను ఆదేశించారు. సోమవారం నెల్లూ రు నగరంలోని కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో జాయింటు కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, డిఆర్ఓ వెంకటనారాయణమ్మతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ స్పందన అర్జీలపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, ఒకసారి వచ్చిన అర్జీ మళ్లీ మళ్లీ రాకుండా సమస్యను పరిష్కరించేలా సత్వర మే చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని ప్రభుత్వ శాఖల్లో పరిష్క రించిన అర్జీలు మళ్లీ వస్తున్నాయని అలాంటి అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి సంబంధిత అర్జీదారులను పిలిపించి పరిష్కారం చేయగలిగినవి చేయాలన్నారు. లేని పక్షంలో ఎందువలన పరిష్కారం చేయలేక పోతున్నామో స్పష్టంగా సంబంధించిన అర్జీదారులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో బి.చిరంజీవి, డి ఆర్ డి ఏ, డ్వామా, ఏపీఎంఐపీ, గృహ నిర్మాణసంస్థ పీడీలు సాంబశివరెడ్డి, వెంకటరావు, శ్రీనివాసులు, వెంకట దాసు, పంచాయతీ రాజ్, జలవనుల శాఖ ఎస్ఈలు అశోక్ కుమార్, కృష్ణమోహన్, సమగ్ర శిక్ష ఏపీసి ఉషారాణి, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, విద్యుత్ శాఖ ఎస్.ఈ. వెంకట సుబ్బయ్య, డిటిసి చందర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ రాజు, జిల్లా ఉద్యాన శాఖాధికారి సుబ్బారెడ్డి, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి వెంకటయ్య, జిల్లా సహకార శాఖ అధికారి తిరుపాల్ రెడ్డి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలు ఆరోగ్యానికి శ్రేయస్కరం: సర్పంచ్

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: ప్రస్తుత జీవన విధానంలో వచ్చే వ్యాధులకు మన ఆహారపు అలవాట్లే ప్రధాన కారణమని వాటి నుంచి బయట పడేందుకు చిరుధాన్యాల వినియోగమే శ్రేయస్కర మని పోలినేనిపాలెం సర్పంచ్ అనుమోలు అమరేశ్వరి తెలిపారు. సోమవారం మండలంలోని పోలినేనిపాలెం గ్రామంలో పోషన్ పక్వాడా కార్యక్రమం అంగన్వాడీ సూపర్వైజర్ కొత్తూరి సునీత ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ అనుమోలు అమరేశ్వరి హాజరై మాట్లా డుతూ ఐక్యరాజ్యసమితి ఈ ఏడాదిని చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించారన్నారు. చిరు ధాన్యాలు సాగుచేసే రైతులను ప్రోత్సహించేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఒకప్పుడు పండు గలకు మాత్రమే వరిధాన్యాన్ని ఆహారంగా తీసుకొని మిగిలిన రోజుల్లో చిరు ధాన్యా లను ఆహారంగా తీసుకున్నవారు ఇప్పుడు ఎంతో ఆరోగ్యంగా ఉన్నారన్నారు. చిరు ధాన్యాలను ఆహార పదార్థంగా తీసుకోవడం వల్ల దీర్ఘకాలిక వ్యాధుల నుండి బైట పడవచ్చునన్నారు. మనం ఆరోగ్యంగా ఉండడం మాత్రమే కాదు.. రేపటి భవిష్యత్తును కూడా ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ క్రమంలోనే విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వపాఠశాలల్లో విద్యార్థులకు రాగి జావను అందిస్తు న్నారన్నారు. అనంతరం అంగన్వాడీ సూపర్వైజర్ కొత్తూరి సునీత మాట్లాడుతూ పోషకాహారం ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం, ఆరోగ్య కరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహించడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మార్చి 20వ తేదీ నుండి ఏప్రిల్ 3వ తేదీ వరకు 15రోజుల పాటు పోషన్ పక్వాడా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రక్తహీనత,ఐరన్, విటమిన్ సి లోపం ఏర్పడకుండా ఉండేందుకు అవి అధికముగా ఉండే ఆహారం, మిల్లెట్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాలింతలు, గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ప్రభుత్వం అందిస్తున్న పోషకాలను గురించి వారు తెలిపారు. పోలినేనిపాలెం సెంటర్ నందు ఎంపికైన ఎం. లిత్విస్, ఎస్కె. రియానా పిల్లల తల్లులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు అనుమో లు అరుణ, కె. కృష్ణ కుమారి, ఎస్కె. అమీనా గర్భవతులు, బాలింత లు, తల్లులు పాల్గొన్నారు.

ముగిసిన అంగన్వాడీ కేంద్రాల పోషణ్ పక్వాడ్

విశాలాంధ్ర-రాపూరు: అంగన్వాడి కేంద్రాల్లో మార్చి 20 వతేది నుండి ఏప్రిల్ 3వరకు సోమవారం వరకు జరిగిన కార్యక్రమం లో చివరి రోజైన సోమవారం పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగం గా చివరి రోజు రాపూరు 2 సెక్టర్ పరిధిలోని దిగువ పంగిలి అంగన్వాడీ కేంద్రాంలో రాపూ రు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి జి సునంద ప్రత్యక్ష పర్యవేక్షణ సూపర్ వైజర్ ధనమ్మ ఆధ్వర్యంలో తల్లులకు పిల్లల పెరుగు దలకు పిల్లల కి పెట్టే ఆహారంలో చిరు ధాన్యాలు తో కూడిన వివిధ రకముల ఆహారపదార్థాలను తినిపించడం వలన పిల్లల శారీ రక, మానసిక ఎక్కువగా ఉం టుందని రాపూరు ప్రాజెక్ట్ అధి కారిని సునంద తల్లులకు, తెలిపారు. వివిధ రకములై న పోషక విలువ లు కలిగిన ఆహారాన్ని ఎలా తయారు చేసి పెట్టాలనే విషయంపై అవగాహన కల్పించారని సూపర్ వైజర్ ధనమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరువైజరు అంగన్ వాడి కార్యకర్తలు, రాజేశ్వరి, అరుణ, ధనలక్ష్మి, అంకమ్మ , ఆశా వర్కర్లు, తల్లులు పాల్గొన్నా రు.

సంపూర్ణ పోషక కేంద్రాలుగా అంగన్‌వాడీలు

విశాలాంధ్ర-కందుకూరు: అంగన్ వాడీ కేంద్రం ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తామని అం గన్వాడి సూపర్వైజర్ ప్రభావతి అన్నారు. కందు కూరు మండలం మాచ వరం గ్రామంలో అంగన్వాడి సెంటర్ 3లో సోమవారం పోషణ పక్వాడ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచి పొట్లూరి లలిత మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యం పట్ల సంపూర్ణ అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ముఖ్యంగా సిరుధాన్యాలు పౌష్టికాహార విలువలు గురించి అవగాహన మంచి ఆరోగ్యాన్ని అందిస్తుందన్నారు. పోషక విలువలు గల ఆకుకూరలు, కూరగాయలు, పాలు, గుడ్లు తదితర వాటితో పోషణ్ పక్వాడ లోగో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, అంగన్వాడి కార్యకర్తలు, తల్లులు, గర్భవతులు, చిన్నారులు పాల్గొన్నారు.

ఎస్‌పి కార్యాలయంలో స్పందన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఎస్పి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో ఎస్పీ 100 ఫిర్యాదులు స్వీకరించారు. సుదూర ప్రాంతాల ఫిర్యాదుదారులు అందరికీ భోజనాలు అందించారు. సోషల్ మీడియా ఫేక్ ప్రొఫైల్స్ ద్వారా పరిచయాలు పెంచుకొని వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తూ ప్రేమ పేరుతో మోసం చేసే వారి పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వృద్ధులు, తల్లిదండ్రులను ఆస్థి విషయమై వేధించే పిల్లలు, బంధు వులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. హత్యకు సంబంధించిన కేసులలో అలసత్వం లేకుండా అన్ని కోణాలలో దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశాలు. స్పందన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేసేలా ఆదేశాలు జారీ చేశారు. ఎస్పి విజయరావు జిల్లా పోలీసు కార్యా లయంలో ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక "స్పందన" కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండిస్పందన కార్యక్రమానికి మొత్తం 100 ఫిర్యాదులు అందాయి. అన్నింటినీ కుణ్ణంగా పరిశీలించిన యస్.పి వారి సమస్యలపై సానుకూలంగా స్పందించి, ఫిర్యాదుల న్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువు లోగా పరిష్కరించాలని ఆదేశించారు. తల్లిదండ్రుల పట్ల వారి పిల్లలు విధేయత కలిగి ఉండి మలిదశలో వారికి సంతోష జీవితాన్ని ఇచ్చి తోడ్పడాలని, ఆస్థి విషయంలో ఇబ్బందులకు గురిచేస్తున్న పిల్లలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. హత్యకు సంబంధించిన కేసులలో అలసత్వం లేకుండా అన్ని కోణాలలో దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశించారు. స్పందనలో ఆన్ లైన్ సైబర్ మోసాలు, కుటుంబ కలహాలు, భర్త, అత్తారింటి వేదింపులు, తల్లిదండ్రులను పిల్లల వేదింపులు, నమోదైన కేసులలో పురోగతి మరియు ఇతర సమస్యల ఫిర్యాదులను స్వీకరించారు.

10వ తరగతి పరీక్షల్లో హద్దుమీరితే కఠిన చర్యలు: ఎస్ఐ

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలంలోని చుండి ఆదర్శ పాఠశాల, వలేటివారిపాలెం పోకూరు లోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలలో 10 పదవ తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రాలకు ప్రతిష్టమైన బందోబస్తును వలేటి వారి పాలెం ఎస్సై వి.వెంకటేశ్వర్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై వి.వెంకటేశ్వర్లు మాట్లా డుతూ పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. పరీక్షలకు వచ్చే విద్యార్థులు ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్స్ ఎలక్ట్రానిక్ వాచ్ లకు అనుమతి లేదన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద గుంపులుగా ఉండి అవాంఛనీయ సంఘటనలు చేస్తే కేసు నమోదు చేస్తామని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పోలీస్ వారికి సహకరించాలని కోరారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు పూర్తి చేయాలని తెలి పారు.విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకుని నడవాలని తెలిపారు.

జాతీయ నాయకుల చిత్ర పటాలు ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కొండాయపాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాల లో జాతీయ నాయకుల చిత్ర పటాలు ఆవిష్క రించారు. ఈ సందర్భం గా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యం భాస్కర్ రావు, జాతీయ నాయకుల చిత్ర పటాలు విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన అంబేద్కర్, సుభాష్ చంద్ర బోస్, భగత్ సింగ్, జ్యోతి రావు పూలే, సర్వేపల్లి రాధాకృష్ణన్, గాంధీ తదితరులు గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ఏఎస్ పేట మండలంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాం తంగా జరి గాయని పరీక్ష ల చీఫ్ అధికారులు తెలిపారు. మండ లంలోని ఏఎస్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 141 మంది విద్యార్థులకు గాను 138 మంది పరీక్ష లకు హాజరయ్యారని చీఫ్ చిలుకోటి శ్రీనివాసులు తెలిపారు. ఏపీ మోడల్ పాఠశాలలో 129 మందికి గాను 128 మంది హాజరయ్యారని ఆ కేంద్ర చీఫ్ శ్రీ దీపు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఒక్కొక్క టేబుల్ కు ఒకరిని మాత్రమే కేటాయించామని అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉందని ఎస్ఐ నరేష్ తెలిపారు. రెండు కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

దొంగ ఓట్లపై విచారణ జరిపి తొలగించాలి: టిడిపి

విశాలాంధ్ర-కందుకూ రు: దొంగ ఓట్లపై సమగ్ర విచారణ చేపట్టి తొలగించాలని కందు కూరు నియోజక వర్గ టిడిపి ఇన్ చార్జీ ఇంటూరి నాగేశ్వరరా వు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యా లయంలో ఆయన ఏవో తో మాట్లాడారు. నూతనంగా విడుదల చేసిన ఓటర్ల లిస్టులో మృతి చెందిన వారి ఓట్లు ఉన్నట్లు గుర్తించా మన్నారు. ఐదు మండలాల్లో సుమారుగా 5వేలు దొంగ ఓట్లు ఉన్నట్లు తమ పరిశీలనలో తెలిందన్నారు. అంతే కాకుండా మాచవరం గ్రామం లో దాదాపుగా 150 ఓట్లు ఉన్నాయని ఏవో కి తెలిపారు. ఇంకా మరిన్ని దొంగ ఓట్లు ఉండవచ్చునని అధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాటిని తొలగింపుకు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. అనంతరం ఏవో కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, రాష్ట్ర కమిటీ నాయకులు చిలక పాటి మధు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, చదలవాడ కొండయ్య, పార్లమెంట్ కమిటీ నాయకులు గోచిపాతల మోషే, పలువురు నాయ కులు పాల్గొన్నారు.

సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్సీ మురళీధర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: తాడేపల్లి లోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యా ల యంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని సోమవారం మర్యాద పూర్వకంగా ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ కలిసి పుష్ప గుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి , నెల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆదాల ప్రభాకర్ రెడ్డి కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి , సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య, ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి , గూడూరు నియోజక వర్గ శాసన సభ్యులు వెలగపల్లి వరప్రసాద్ , రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపురెడ్డి వినోద్ రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్సీ మురళి ధర్ తో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకిరెడ్డి శశిధర్ రెడ్డి కూడా ఉన్నారు.

అంబాపురం నవాజ్ ఖాన్ పేట భూముల అన్యాక్రాంతంపై నిరసన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: అంబాపురం నవాజ్ ఖాన్ పేట భూముల విషయంపై స్థానిక కలెక్టరేట్ ఎదుట సోమవారం నిరసన తెలిపా రు. కలెక్టర్ కార్యాలయంలో తిక్కన ప్రాంగణంలో నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టరును కలిసి అంబాపురం నవాజ్ ఖాన్ పేట భూముల పత్రాలు ఆ భూముల వంశానికి సంబంధించిన కుటుంబీకుల ద్వారా వ్యక్తిగత అర్జీలు అందజేశామని దీనిపై సర్వే నిర్వహిస్తున్నామని జాయింట్ కలెక్టర్ చెప్పారని, ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మోహమ్మద్ జియాఉల్ హక్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన నిర్వహించారు. నెల్లూరు కొత్తూరు అంబాపురంలో నవాజ్ ఖాన్ పేటలో ఉన్న భూములు ముస్లిం మైనారిటీలకు సంబంధించిందని, పాత అడంగల్లో ముస్లిం మైనారిటీల పేర్లు పొందు పరిచి ఉన్నారన్నారు. కొందరు నాయకులు, అధికారులు ఉద్దేశ పూర్వకంగా ముస్లిం మైనారిటీల పేర్లు తొలగించారని చెప్పారు. బ్రిటీష్ ప్రభుత్వం 1923 చట్టం ప్రకారం ఈ భూములు ముస్లిం మైనారిటీలకు సంబంధించినది అని రికార్డ్ చేశారన్నారు. ద ఫ్రంట్ ఆఫ్ సైంట్ జీఆర్జ్ 1951 సంవత్సరంలో సెప్టెంబర్ 1 వ తేదీన మద్రాస్ ప్రభుత్వంలో ఈ భూములు ముస్లిం మైనారిటీల భూములు అని గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఇంకొక సారి 1960 సంవత్సరంలో అక్టోబర్ 16 వ తేదీన ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీచేసిందని, 100 సంవత్సరాలుగా దీని చరిత్ర ఉందని ఈ భూములు ముస్లిం మైనారిటీలకు సంబంధించినది అని పూర్తిగా నిర్ధారించారు. 2008 లో ఈ భూములు మైనారిటీల సంక్షేమం కోసం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జీఓ విడుదల చేసింది, 2014 అప్పటి కలెక్టర్ జానకి లక్ష్మీ రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారని, అనేక సార్లు ఈ భూములు అన్యాక్రాంతం చేయడానికి దుర్మార్గులు ప్రయత్నిస్తు న్నారన్నారు. మరి ఇన్ని రికార్డులు ఉన్నా తరువాత ఈ భూములు వదిలేది లేదు ఎన్ని అడ్డంకులు సృష్టించినా త్యాగాలు చేసి తమ భూములు తాము సాధించు కుంటామన్నారు. మొహమ్మద్ జియాఉల్ హ రాష్ట్ర అధ్యక్షులు, ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ మౌలానా అబ్దుల్ అజీజ్ , మొహమ్మద్ ఉమర్, హాజి మొహమ్మద్ హనీఫ్, కాంగ్రెస్ అల్లావుద్దీన్, మొహమ్మద్ షాహుల్ , గౌస్ బాషా,రెహ్మాన్, షఫీ, రఫీ , హఫీజ్ఉల్లా, ముజాహిద్, మహబూబ్ బాషా, ముజీబ్ , జమీర్, నజీర్, షబ్బీర్, షఫీ, షాకిర్ , ఇల్యాస్ , కరీం స్థానిక మహిళలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: పాదయాత్రలో నిరుద్యోగు లకు ఇచ్చిన హామీ ప్రతి ఏటా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని చెప్పారు.. అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి గత నాలుగు సంవత్సరాలు నుంచి డీఎస్సీ ఇవ్వ కుండా నిరుద్యోగులను మోసం చేస్తున్నారని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం. వి రమణ విమర్శించారు. నిరుద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ గాంధీ బొమ్మ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం కలెక్టర్ వద్ద ధర్నా చేసే కలెక్టరేట్లో అధికారులకు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.వి రమణ మాట్లాడుతూ రాష్ట్రంలో టిటిసి, బీఈడీ చేసిన అభ్యర్థులు దాదాపు 10 లక్షల మంది డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని యువతకు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు మరిచి నిరుద్యోగులను నట్టేట్లో ముంచి వారి ఆత్మహత్యలకు కారణం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బిపి నరసింహ, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు కంటే కోటేశ్వరరావు జగదీష్ శేఖర్ చైతన్య ఫయాజ్ బాబు పాల్గొన్నారు.

పెంచలకోనలో శ్రీవారి వసంతోత్సవాలు అంకురార్పణ

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం, పెంచల కోన క్షేత్రం పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో శ్రీవారి వసంతోత్సవాల సందర్భం గా సోమవారం సాయం త్రం 6 గంటలకు అనుజ్ఞ, విశ్వక్సేనా రాధన, పుణ్యా హవాచనం, రక్షాబంధ నం, మృత్సం గ్రహణం, అంకు రార్పణ ఆలయ ప్రధాన అర్చకులు, వేద పండితుల మంత్రోచ్చారణల తో వైభవంగా జరిగిందని ఆలయ అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వ హణాధికారి జనార్ధనరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉభయక ర్తలగా చల్లా రఘురామి రెడ్డి, ఇందిరా, ఎస్. పెంచల ప్రసాద్, లక్ష్మీ ప్రసన్న, చల్ల నవీన్, సౌమ్య నిర్వహించారు.

pnb Housing Finance Limited — Ghar Ki Baat

అనుబంధం-4-ఎ
స్థిర అస్తి(లు) యొక్క ఇ-వేలం బహిరంగ అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)తో చదివే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద స్థిర అస్తుల విక్రయం కొరకు ఇ-వేలం-అమ్మకం ప్రకటన

రిజిస్టర్డ్ ఆఫీస్: - 9 వ అంతస్తు, అంతరిక్ష్ భవన్, 22 కస్తూర్బా గాంధీ మార్గ్, న్యూఢిల్లీ - 110001, ఫోన్లు: -011-23357171, 23357172, 23705414, వెబ్: - www.pnbhousing.com
పీఎన్‌బీ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, 24-7-13/1, మాగుంట లేఅవుట్, రెవిన్యూ వార్డ్ నం.24- II, నెల్లూరు 524003.

[illegible] www.pnbhousing.com లో అందించిన లింకును చూడండి.

క్ర. నం.	లోన్ నం, రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/హామీదారు(లు)/ చట్టబద్ధవారసుల పేరు (ఎ)	డిమాండ్ చేసిన మొత్తం & తేదీ (బి)	స్వాధీనత స్వభావం (సి)	తనఖాపెట్టిన అస్తుల వివరణ (డి)	రిజర్వు ధర (ఆర్‌పి) (ఇ)	ఇఎండి (ఆర్‌పిలో 10%) (ఎఫ్)	బిడ్ సమర్పణకు చివరి తేదీ (జి)	బిడ్ పెంపుదల రేటు (హెచ్)	తనిఖీ తేదీ & సమయం (ఐ)	వేలం తేదీ & సమయం (జె)	తెలిసిన రుణభారాలు/కోర్టు కేసు ఏదైనా (కె)
1.	NHL/NEL/ 1020/827279 అదిరెడ్డి బ్రహ్మారెడ్డి, అదిరెడ్డి బుజ్జమ్మ, ఆర్‌వీఆర్ వుడ్‌వర్క్స్	రూ. 14,94,533.77 & తేదీ: 23-07-2021	భౌతిక స్వాధీనత	"నెల్లూరు ఏరియా, కొత్తూరు వద్ద ఉన్న నెల్లూరు బిట్-1, గట్టం రోశయ్య నగర్, ఖాసా నం. దగ్గరి డోర్ నం. 2/200, ఎ.ఆర్. నం.147, మున్సిపల్ నం., ప్లాట్ నం. 265 133 చదరపు గజాలు/చదరపు మీటర్లు/ చదరపు అడుగులు. మొత్తంగా" హద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.264, దక్షిణం: ప్లాట్ నం.266, తూర్పు: ఎం.స్వరాజ్యలక్ష్మికి చెందిన కాంపౌండ్ గోడ, పడమర: రోడ్డు"	రూ. 20,40,000/-	రూ. 2,04,000/-	తేదీ: 05/05/ 2023 సమయం: ఉ.10.00 గం. నుంచి సా.5.30 గం.	20 వేల రూపాయలు	తేదీ: 29-04-2023 సమయం: ఉ.10.00 గం. నుంచి సా.5.30 గం.లు	08-05-2023 ఉ.11.00 గం. నుండి మ.2.30 గం.లు	నిల్
2	NHL/VJWD/ 1218/620298 న్నర్వ సుబ్రమణ్యం "సాయి సేతుడన్ చంద్రమౌళి, ఉత్తమ్ పెయింట్స్, శుభ్రా పెయింట్స్"	రూ. 42,08,221.33 & తేదీ: 21-03-2022	సాంకేతిక ప్రాయ స్వాధీనత	"నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు రూరల్ మండలం, ఐందుకూరుపేట సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, గుండిపల్లిపాడు పంచాయతీ గ్రామం, పట్టా నం.56, ఎకి. 1.05 సెంట్లు కలిగి యున్న సర్వేనం. 70, అందులో ఎకి.0.60 సెంట్లు లేదా 0.240 హెక్టార్లు భూమి. అందులో 184.17 అంకణాల స్థలము. హద్దులు: తూర్పు: కె.వెంకట సుబ్బమ్మ భూమి, దక్షిణం: నరుకూరు రోడ్డు, పడమర: రోడ్డు, ఉత్తరం: ఎన్.ఆదం బాబుకు చెందిన భూమి"	రూ. 1,01,07,000/-	రూ. 10,10,700/-	తేదీ: 05/05/ 2023 సమయం: ఉ.10.00 గం. నుంచి సా.5.30 గం.	1 లక్ష రూపాయలు	తేదీ: 29-04-2023 సమయం: ఉ.10.00 గం. నుంచి సా.5.30 గం.లు	08-05-2023 ఉ.11.00 గం. నుండి మ.2.30 గం.లు	నిల్

[illegible]

తేదీ: 04.04.2023, ప్రదేశం: నెల్లూరు — సం/- అధీకృత అధికారి, ఎం/ఎస్. పీఎన్‌బీ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్